

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 302 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 29, సెప్టెంబర్ 2025 | పేజీలు 6 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



# ప్రభుత్వం పంతం.. నెగ్గించుకుంది !

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

పంతం నెగ్గించుకున్న ప్రభుత్వం ఎట్టకేలకు గ్రూప్ 1 ఫలితాల ఉత్తర్వులను విడుదల చేయడమే కాకుండా అభ్యర్థులకు అందజేసి చేతులు దులుపుకుందని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు. ఆశావాహక అభ్యర్థుల అభ్యర్థనలను ఏమాత్రం పట్టించుకోకుండా న్యాయస్థానంలో డివిజనల్ బెంచ్ మంజూరు చేసిన తాత్కాలిక ఉత్తర్వులను ఆసరా చేసుకుని ఏకంగా గ్రూప్ 1 లాంటి ఉద్యోగాల భర్తీని పూర్తి చేయడం న్యాయస్థానానికే మచ్చ లాంటిదన్నారు. గ్రూప్ 1 ఉద్యోగాలపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటీషన్స్ కు హైకోర్టులోనే తేల్చుకోండి అంటూ బదులివ్వడం హైకోర్టులో కేసుల వాదనలకు సమయం పొడిగిస్తూ కాలయాపన చేస్తుండడం దీనంతటికీ ప్రధమంగా సింగిల్ బెంచ్ నిర్ధారించిన నిష్పక్షపాతమైన ఉత్తర్వులతో గ్రూప్ 1 ఉద్యోగాల ఫలితాలను రద్దు చేస్తూ నిర్ధారిస్తే తక్షణమే డివిజనల్ బెంచ్ అట్టి ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులను ఇవ్వడం తక్షణమే ప్రభుత్వం గ్రూప్ 1 సంబంధించిన ఆర్డర్స్ ను అభ్యర్థులకు అందజేయడం ఇదంతా ఒక పకడ్బందీ ప్రణాళికగా సాగిపోతున్నట్లు అనిపిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్1 పరీక్షల

- మిగతా 2లో..

అక్రమ పద్ధతిని సక్రమ పద్ధతిలో జవాబిస్తుంది

పంతం నెగ్గించుకోవాలంటే పేద విద్యార్థులను మోసం చేయాల్సిందేనా

గ్రూప్ 1 ఉద్యోగాలలో సీఎంను మినహాయిస్తే మిగిలినోళ్లు వ్యాపారం చేయలేదా.?

గ్రూప్ 1 ఫలితాలలో లబ్ధిదారుల కులాలను బయట పెట్టండి

దేశవ్యాప్తంగా తాత్కాలిక ఉత్తర్వులతో ఉద్యోగాలిచ్చిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే ?

ఆశావాహక అభ్యర్థుల అభ్యర్థనను పట్టించుకునే నాథులే లేరు

గ్రూప్ 1 ఫలితాలపై ప్రజాస్వామ్యవాదుల మౌనమేంది

ఎస్సీ రిజర్వేషన్ ఉద్యోగ హక్కులపై మాట మాత్రం మాట్లాడని మందకృష్ణ మాదిగ

రిజర్వేషన్లు ఉంటే సరిపోతుందా ఫలితాల్లో హక్కుల వద్దా!

మొద్దు నిద్రలో ప్రతిపక్షాలు ఎప్పుడు మేల్కొంటారో తెలియదు : డాక్టర్ బరిగెల శివ





## ఫ్యూచర్ సిటీ నుండి ఫార్చ్యూన్ 500 కంపెనీలు తమ కార్యకలాపాలను నిర్వహించుకునేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది

## సీ.ఎం ఏ. రేవంత్ రెడ్డి

జై భీమ్ న్యూస్ హైదరాబాద్

ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలు తెలంగాణలోని భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి కార్యకలాపాలను నిర్వహించుకునేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ప్రస్తుతం 85 కంపెనీలు హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను స్థాపించాయని, భవిష్యత్తులో మిగతా కంపెనీలన్నీ ఇక్కడ తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకునేలా భారత్ ఫ్యూచర్ సిటీని అగ్రశ్రేణి నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్

- మిగతా 2లో..

## తెలంగాణలో కొత్త విశ్వవిద్యాలయం

ములుగులో ప్రారంభమైన పనులు

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ములుగు జిల్లా జై భీమ్ న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో మరో ప్రతిష్టాత్మక విద్యాసంస్థ రూపుదిద్దుకోబోతోంది. ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ గుట్ట వద్ద సమ్మక్క-సారలమ్మ కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం స్థాపన పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ. 24 కోట్ల వ్యయంతో 8.4 కిలోమీటర్ల పొడవైన ప్రహరీ గోడ నిర్మాణం మొదటిగా చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుతో పాటు విశ్వవిద్యాలయం శీఘ్రగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటుతో ఈ ప్రాంత గిరిజన యువతకు ఉన్నత విద్యావకాశాలు విస్తరించనున్నాయి. స్థానిక ప్రజలు ఈ ప్రాజెక్టును స్వాగతిస్తూ, విద్యా రంగంలో ములుగు జిల్లా కొత్త మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.



## అంబరాన్ని అంటిన బతుకమ్మ వేడుకలు

పాల్గొన్న రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చహత్ బాజ్ పాయి, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, మహిళ ఉద్యోగులు



## పోలీస్ కొత్త బాస్.. సజ్జనార్ మళ్లీ ఖాకీలో!

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్



సజ్జనార్ మళ్లీ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ గా నియమితులయ్యారు. ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా పేరుగాంచిన ఆయన, వరంగల్ యాసిడ్ దాడి కేసు (2008)లో ముగ్గురు నిందితులను, షాద్‌నగర్ దిశా ఘటన (2019)లో నలుగురు నిందితులను ఎన్‌కౌంటర్ చేయించి సంచలనం సృష్టించారు. సజ్జనార్ ఆర్టీసీ ఎండీగా నాలుగేళ్లు పనిచేసి మళ్లీ యూనిఫాం ధరించారు. ఆయన పోలీస్ డిపార్ట్మెంట్‌లో కఠినచర్యలు, వేగవంతమైన విచారణలతో ప్రసిద్ధి చెందారు. “నేరస్తులకు కడుపు కట్టే అధికారి” అనే పేరున్న ఆయన రాకతో హైదరాబాద్ క్రైమ్ కంట్రోల్ బలపడుతుందన్న నమ్మకం ఉంది. అయితే దిశా కేసు ఎన్‌కౌంటర్‌పై సిర్పూర్కర్ కమిషన్ “బూటకపు ఎన్‌కౌంటర్”గా నివేదిక ఇచ్చిన విషయం గుర్తుండదగ్గది. అయినప్పటికీ ప్రజల్లో సజ్జనార్‌కి విపరీతమైన ఆదరణ ఉంది. మళ్లీ పోలీస్ బాస్‌గా బాధ్యతలు చేపట్టిన సజ్జనార్, క్రైమ్ రేటు నియంత్రణలో ఎలాంటి మార్పు తీసుకొస్తారో అన్నదే ఆసక్తికర అంశంగా మారింది.

సమస్యలపై సమరంగా
జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# ప్రభుత్వం పంతం నెగ్గించుకుంది

మొదటి పేజీ తరువాయి

ఫలితాలలో తప్పులు దొర్లినాయని రాష్ట్ర ప్రజలందరూ అనుమానాలు వ్యక్తపరుస్తున్న తరుణంలోనే ఫలితాల వెనకాల ఉన్న రిజర్వేషన్లను చూపించకుండా ఫలితాల ఆధారాలను మార్చి మార్చి చూపిస్తుంటే ఫలితాలపై విపరీతమైన అనుమానాలు పెరిగిపోతున్నాయన్నారు.మనోధైర్యంతో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలురాసిన అభ్యర్థులు వాళ్ల వాళ్ల జవాబు పత్రాలను డౌన్లోడ్ చేసుకొని వాళ్లకు రావాల్సిన మార్కులపై అభ్యంతరాలను వ్యక్తపరుస్తుండగా ఫలితాలు సాధించిన అభ్యర్థుల జవాబు పత్రాలను మాత్రం ప్రభుత్వము టీజీపీఎస్సీ అధికారులు రహస్యంగా దాస్తూ తప్పిదాలకు పాల్పడుతున్నారన్నారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శాఖను ప్రక్షాళణ చేసామని తెలంగాణ ప్రజలను నమ్మించిన ప్రభుత్వం గ్రూప్ 1 స్థాయి లాంటి ఉద్యోగాలను ప్రకటించే విధానంలో ఫలితాలను నిర్ధారించే విధానంలో చైర్మన్,సభ్యుల ఎంపిక నియామకం మొదలుకొని పరీక్షల నిర్వహణ మూల్యాంకనం, రిజర్వేషన్ల అమలు, ఫలితాల విడుదల అన్నిట్లలో అనూహ్యమైన మలుపులను రేకెత్తిస్తూ తీవ్రమైన తప్పిదాలకు అవకాశాలు కల్పించినట్లుగా చేసిందని తెలంగాణ రాష్ట్రం మేధావులు చివాట్లు పెడుతున్నారన్నారు.ఎస్సీ రిజర్వేషన్ అమలు కొరకు పోరాటం చేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గ్రూప్ 1 ఫలితాలలో 18 శాత శాతం రిజర్వేషన్ల హక్కులను 9 శాతానికి కుదించి అన్యాయం చేసిన ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయడం లేదంటూ అడిగారు.గ్రూప్1ఫలితాలలో భారత రాజ్యాంగానికి విరుద్ధంగా అసెంబ్లీ తీర్మానించిన రిజర్వేషన్లు హక్కులకు విరుద్ధంగా ఉద్యోగాలు కేటాయించడం అనేది ఉన్నత న్యాయస్థానానికి ఎందుకు తప్పుగా కనిపించట్లేదో ప్రభుత్వం పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు న్యాయస్థానాల జడ్జీలు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పండి అంటూ సవాల్ విసిరారు.కేవలం ఒకే ఒక్క ఓపెన్ కేటగిరీలో 208 ఉద్యోగాలను కేటాయించడం తీవ్ర మోసం అన్నారు.ఎనిమిది శాతం కలిగినఓసీలు(అగ్రవర్ణాలు)59 శాతం ఉద్యోగాలను లాక్కున్నారన్నారు.18 శాతం జనాభా కలిగిన ఎస్సీలు 0.09 శాతం ఉద్యోగాలకు పరిమితమయ్యారన్నారు.10 శాతం జనాభా కలిగిన ఎస్టీలు 1.29 శాతం ఉద్యోగాలకు సరిపెట్టుకో గలిగినారన్నారు 62 శాతం జనాభా కలిగిన బీసీలు 36 శాతం ఉద్యోగాలకు పరిమితమైపోవడం తీక్షణంగా గమనిస్తుండగా భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల హక్కులను ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం తీవ్రంగా అణిచివేసి సామాన్యుల హక్కులను అదిమి పట్టి లాక్కోవడంతోపాటు బహుజనుల రిజర్వేషన్ల హక్కులను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు.ఉద్యోగ నియామక పత్రాలను అందజేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తున్న సందర్భంలో 3 డిసెంబర్ 2024ను గుర్తుకు చేస్తూ భావోద్వేగంతో మాట్లాడిన సందర్భాన్ని తెలంగాణ ప్రజలు ఏమని అర్థం చేసుకోవాలన్నారు.నిజాయితీగా ప్రస్తావించాల్సి వస్తే గ్రూప్ 1 ఉద్యోగాలు రెండు నుండి మూడు కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని ప్రతిపక్షాలు విమర్శించడానికి తప్పు పట్టిన సీఎం రేవంత్ రెడ్డి తన నిజాయితీపై తెలంగాణ ప్రజలకు నమ్మకం ఉన్నందునే ఇప్పటికీ తనను గౌరవిస్తున్నారని ఎన్నికైన అభ్యర్థులను చూపిస్తూ పలిగిన మాటలలో సీఎం రేవంత్ రెడ్డి ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదని పచ్చి మంచినీరు కూడా తాగలేదు అనే విషయంలో పక్కా నిజాయితీ ఉండొచ్చు కానీ తన కింది స్థాయి నాయకులు అధికారులు అంతే నిజాయితీని ప్రదర్శించారని వాళ్ల వాళ్ల గుండెల మీద చేయి వేసుకొని కుటుంబ సభ్యుల మీద చేయి వేసుకొని ప్రమాణం చేయగలరా అంటూ సూటిగా ప్రశ్నించారు.కింది స్థాయి నాయకులు అధికారులు తప్పులకు పాల్పడుతున్నప్పుడు దాని ప్రభావం నేరుగా సీఎంపై పడుతుందని ఎందుకు గుర్తించలేకపోతున్నారన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ ఆధారంగా ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని ప్రసంగించడం తెలంగాణ నిరుద్యోగులను తీవ్ర మనస్థాపానికి గురిచేసిందన్నారు.2022లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ లోని 500 గ్రూప్ 1ఉద్యోగాలకు బదులుగా 63 పోస్టులను అదనంగా కలిపి రివైజుడు నోటిఫికేషన్ విడుదల చేయడానికి బదులుగా జనరల్ నోటిఫికేషన్ విడుదల చేసి గత ప్రభుత్వం విడుదల చేసిన జీవోను రద్దు పరుస్తూ జీవో నెంబర్ 29ని ఉన్నపాటుగా తీసుకొచ్చి రిజర్వేషన్లను కాలరాస్తున్న విధానాన్ని అమలుపరచి రిజర్వేషన్లను పూర్తిగా నిర్బంధించారన్నారు.వీటిని ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా డిప్యూటీ సీఎం జాబ్ క్యాలెండర్ ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాలను కల్పిస్తుందని నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ఆధారంగా స్వతహాగా విడుదల చేసిన నియామక ప్రక్రియ ఆధారాలను కల్పించిన ఉద్యోగాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నింపిన ఉద్యోగుల సంఖ్యను తెలంగాణ ప్రజలకు ఆధారాలతో సహా తెలియజేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్ 1 ఉద్యోగాలపై ఏ ఒక్కరు మాట్లాడకపోతుండడం అన్ని విధాల అర్హతలు ఉండి నష్టపోయిన విద్యార్థులను తీవ్రమైన నిరాశలోనికి నెట్టివేస్తుందన్నారు.సక్రమమైన ఉద్యోగ ప్రక్రియకు రూపకల్పన చేశామని ప్రకటించుకుంటున్న ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రకటించిన రిజర్వేషన్లు ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల కోసం ఎన్నికల్లో ప్రకటించిన రిజర్వేషన్లను క్యాండిడేట్స్ కు అనుగుణంగా గ్రూప్ 1 ఉద్యోగాలు పొందుకున్న అభ్యర్థుల కులాలను ర్యాంకులకు జతచేస్తూ విడుదల చేసి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్ 1 ఉద్యోగాల కోసం కేటాయించిన పరీక్ష సెంటర్లలో ఏ ఏ సెంటర్లలో అభ్యర్థులు ఫలితాలు సాధించారో ర్యాంకుల ఆధారంగా సెంటర్లను వెల్లడించండంటూ అడిగారు.కోర్టు కేసులు నడవకముందు కోరం సభ్యుల వెలితితో ఫలితాలు విడుదల చేసిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రస్తుతం ఈ మధ్యకాలంలో విడుదల చేసిన ఫలితాలకు మధ్య తేడా ఏముందో రెండుసార్లు విడుదల చేసిన ఫలితాల మధ్య వ్యత్యాసాన్ని స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.కోరం లోపంతో విడుదల చేసిన ఫలితాలు ఏ విధంగా చెల్లువాటిలోకి వస్తాయో సీనియర్ ఐఏఎస్ అధికారి హోదాలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్గా కొనసాగుతున్న బుర్ర వెంకటేశం తెలంగాణ మేధావులకు సమాధానం చెప్పాలన్నారు.ఎలాంటి పొరపచ్చులకు తావు లేదని తెలంగాణ ప్రజలను మేధావులను గ్రూప్ 1 పరీక్ష ఆశావాహక అభ్యర్థులను నమ్మించే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వ పెద్దలు హైకోర్టు డివిజనల్ బెంచ్ మంజూరు చేసిన మధ్యంతర ఉత్తర్వులతో ఉద్యోగాలను కేటాయించకూడదనే పద్ధతిని ఎందుకు విస్మరించారో సమాధానం చెప్పండి అంటూ నిలదీశారు.సీఎం రేవంత్ రెడ్డి సందేశంలో నిజాయితీ కొరబడిందని తెలంగాణ మేధావులు భావిస్తున్నారన్నారు. గతంలో మాట్లాడిన దానికి ప్రస్తుతం మాట్లాడుతున్న మాటలకు భిన్నభిప్రాయాలు ఏర్పడుతున్నాయన్నారు.ప్రభుత్వంలోని మిగతా నాయకులు ఏ ఒక్కరు నిజాయితీని కనపరచడం లేదని ముఖ్య సలహాదారులు మొదలుకొని మంత్రులు నాయకులు ఒకరిని మించి మరొకరు అబద్ధాలకు ఎగబడుతున్నారన్నారు.గ్రూప్ 1 పరీక్షల ఫలితాల వ్యవహారం ఇంతటితో ముగిసిందని ప్రభుత్వం భావించినట్లయితే అది ముమ్మాటికి తప్పేనన్నారు.గ్రూప్ 1 ఫలితాలలో తప్పులు జరగలేదని భావిస్తున్న ప్రభుత్వం నిజాయితీని నిరూపించుకోవడం కోసం సిబిఐ విచారణకు అప్పగించాలని తెలంగాణ మేధావులు గ్రూప్ 1కు సంబంధించిన అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారన్నారు.సెంటర్ల వారిగా ఫలితాల్లో అర్హతలు సాధించిన అభ్యర్థుల వివరాలను ప్రజాక్షేత్రంలో తెలియజేస్తూ ఫలితాల్లో జవాబు పత్రాల్లో పొందుకున్న మార్కులు వాటి ర్యాంకుల ఆధారాలను కనీసం న్యాయస్థానాల కైనా సమర్పించండి అంటూ డిమాండ్ చేశారు.న్యాయస్థానాల సహకారంతో గ్రూపు 1 ఉద్యోగాలను నింపిన ప్రభుత్వం రానున్న కాలంలో ప్రభుత్వాలు మారితే న్యాయస్థానాలలో కొనసాగుతున్న వాదనలకు గాను తీర్పులు వ్యతిరేకంగా వస్తే పరిస్థితి ఏందంటూ గుర్తుకు చేశారు.ఏదైనా అధికారం ఉంటే ఏమైనా చేయవచ్చుననే భావనను ప్రభుత్వం చేసుకుంటూ పోతుండడం అవగాహన రాహిత్య లోపంగా భావించాల్సి ఉంటుందన్నారు.ఏదేమైనా అధికారుల తప్పిదాలను కిందిస్థాయి నాయకుల తప్పిదాలను ముఖ్యమంత్రి స్థాయి హోదాలో సీఎం రేవంత్ రెడ్డి మోస్తుండడం తన నిజాయితీకి మచ్చని తెచ్చుకోవడమేనన్నారు.న్యాయస్థానాలు ప్రభుత్వాల వైప ప్రజల వైపు తేల్చుకొండంటూ విజ్ఞప్తి చేశారు.గ్రూప్1 ఫలితాలలో రిజర్వేషన్లను తారుమారు చేసిన అధికారులు మౌన ప్రదర్శన కొనసాగిస్తూ ప్రభుత్వ అధికారిక బలాన్ని అడ్డం పెట్టుకొని సాధారణ పేద అభ్యర్థులపై జులం చలాయిస్తున్నారన్నారు.మీ ఆగడాలు బయటపడిన రోజున చరిత్రహీనతను మోయాల్సి వస్తుందంటూ అప్పుడు కఠినమైన చర్యలకు సిద్ధమవ్వాల్సి ఉంటుందని గుర్తుకు చేశారు.ప్రభుత్వం నిజాయితీని కనపరుస్తున్నామని తెలుపుతున్నప్పుడు గిన్ని మోసాలు ఎందుకు అంటూ గుర్తుకు చేశారు.సింగిల్ బెంచ్ ఆర్డర్ ను డివిజనల్ బెంజ్ ఏ చట్ట ప్రకారం ఆధారంతో సస్పెండ్ చేసిందో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పండన్నారు.ఆధారాలను దాస్తారు మేధావులను అవమాన పరుస్తారు ఇదేనా ప్రభుత్వం పేదవాళ్లపై చూపించే కనికరం అంటూ దీన్నిబట్టి చూస్తుంటే ప్రభుత్వ ఆధిపత్యం పతాక స్థాయికి చేరిపోయిందన్నారు.ప్రతిపక్ష నాయకులారా మొద్దు నిధురలో నుండి లేచేది ఎప్పుడు అంటూ తీవ్రంగా విమర్శించారు.బిజెపి నాయకుల మౌనం వెనకాల వ్యాపార లావాదేవీలే కారణమా అంటూ మండిపడ్డారు.ఎవరు తప్పు చేసినా నిలదీసేది న్యాయస్థానాలు అంటూ అలాంటి న్యాయస్థానాలలో ఒకవేళ జడ్జిలు తప్పిదాలకు పాల్పడితే దాని ప్రభావం ఎంతటి తీవ్రతను సృష్టిస్తుందో గమనించాల్సి ఉంటుందన్నారు.గ్రూప్ 1 ఫలితాలపై అనుమానాస్పద తీర్పులు మధ్యంతరంగా వెలువడడం న్యాయస్థానాలలోని జడ్జిలలో ఎవరిది కరెక్టో ఎవరిది తప్పో వాళ్లకే తెలియడం లేదన్నారు.సమస్యలపై పోరాటం చేయండి అంటూ ప్రభుత్వమే సమస్యలను సృష్టిస్తున్నట్లుగా ఉందన్నారు.అధికారం అడ్డం పెట్టుకొని చేసే బలవంతపు ప్రయోగాలు అధికారం వీగిపోయాక తప్పకుండా బయటపడగలవని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న బలవంతపు శక్తివంతమైన నిర్ణయాలు రానున్న కాలంలో పెను ప్రమాదాలను సృష్టించే ఆస్కారం లేకపోలేదన్నారు.గ్రూప్ 1ఫలితాలలో న్యాయం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రణాళికబద్ధంగా పోరాటం చేస్తున్న ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి నిరుద్యోగ మేధావులను మనస్ఫూర్తిగా అభినందించాలన్నారు.నిజాయితీ కోసం పోరాటం చేయడం మేధావుల లక్షణమని అలాంటి లక్షణాలను అందిపుచ్చుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలను ప్రభావితం చేస్తున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం మేధావులారా మీ శ్రమ మీ కష్టం మీ పోరాటం మీ ఎదురు దాడి మీ నిజాయితీ వృధాగా పోదనేది నేటి కాలం గుర్తించకపోయిన భవిష్యత్ కాలం గుర్తిస్తుండడంతోపాటు విజయాన్ని చేకూరుస్తుందని ఏ ఒక్కరు నిరుత్సాహపడద్దంటూ అభినందించారు.పోరాటం నీ సొత్తైతే విజయం నీ బానిసవుతుందని కష్టకాలంలో విద్యార్థులకు అండగా నిలువ లేని ప్రభుత్వాలు ప్రతిపక్షాలు సిగ్గుతో తలదించుకొండంటూ తీవ్రంగా విమర్శించారు.గ్రూప్ 1 ఫలితాల ప్రభావం మరెన్ని ఉద్యమాలకు దారితీస్తుందో వేచి చూడాలన్నారు.

# ఫ్యూచర్ సిటీ నుండి ఫార్చ్యూన్ 500 కంపెనీలు తమ కార్యకలాపాలను నిర్వహించుకునేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది : సీ.ఎం ఏ. రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో భాగంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ఎఫ్.సి.డి. ఏ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రాధికార సంస్థ భవనంతో పాటు కొంగరకలాన్ నుంచి ఆమనగల్ వరకు ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ -1 నిర్మాణానికి కూడా ఈ సందర్భంగా ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఫ్యూచర్ సిటీ నమూనా చిత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. “సింగరేణి సంస్థ కార్పొరేట్ గ్లోబల్ కార్యాలయం కోసం ఫ్యూచర్ సిటీలో 10 ఎకరాలు కేటాయిస్తున్నాం. 2026 డిసెంబర్ నాటికి సింగరేణి కార్యాలయ నిర్మాణం పూర్తి కావాలి.ఈరోజు శంకుస్థాపన చేసిన ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనం డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. దీని సమీపంలోనే నిర్మిస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కూడా డిసెంబర్ లో ప్రారంభించుకుంటాం. అప్పుడు నెలకు మూడుసార్లు తాను ఇక్కడికి వస్తా. భవిష్యత్తు కార్యక్రమాలన్నీ ఇక్కడి నుంచే తీసుకుందాం.గతంలో కులీకుతుబ్ షాహీలు, నిజాం నవాబులు, గత పాలకులు ప్రణాళికా బద్ధంగా నగర అభివృద్ధికి పునాదులు వేసినట్టుగానే భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపట్టాం. భారత దేశమే కాకుండా ప్రపంచం గర్వించే ఒక గొప్ప సిటీని నిర్మిస్తాం.గడిచిన 70 ఏళ్లుగా న్యూయార్క్, సింగపూర్, టోక్యో, దుబాయ్ నగరాలను చూసొచ్చామని.. అలా ఇంకెంత కాలం చెప్పుకుంటాం. న్యూయార్క్ లో ఉన్న వారు సైతం ఫ్యూచర్ సిటీ చూసొచ్చామని చెప్పుకునే తీరుగా దీన్ని తీర్చిదిద్దుతాం.ఎగుమతి, దిగుమతి వ్యాపార కార్యకలాపాల కోసం పోర్టుతో అనుసంధానం చేయడానికి ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా మచిలీపట్నం వరకు 12 వరుసల్లో గ్రీన్ ఫీల్డ్ హైవే రాబోతోంది. అలాగే ఇక్కడి నుంచి వయా అమరావతి - చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్ నిర్మాణానికి కేంద్రం అంగీకరించింది.ఇక్కడి నుంచి శ్రీశైలం వరకు వంద మీటర్ల వెడల్పుతో రోడ్డు వేసుకుంటున్నాం. దాంతో పాటు బెంగుళూరుకు బుల్లెట్ ట్రైన్ కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాం అని అన్నారు.ఫ్యూచర్ సిటీకి



సంబంధించి ఈ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక క్రమంలో భూములు కోల్పోతున్న కొంతమందికి నష్టం, కష్టం వచ్చి ఉండొచ్చు. ప్రభుత్వం అర్థం చేసుకుని ఆదుకుంటుంది. తగిన పరిహారం ఇవ్వడమే కాకుండా ఫ్యూచర్ సిటీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. చిన్నచిన్న సమస్యలు పరిష్కరించుకుందాం. నేనెవరికీ అన్యాయం చేయను అని అన్నారు. న్యాయంగా పరిష్కరించుకుని ముందుకు వెళదాం. ఇండ్ల పట్టాలు ఇవ్వాలని చెప్పాం. ఇందిరమ్మ ఇండ్లు, ఏ.టీ.సీ, ఆసుపత్రి ఇవ్వాలని ఇప్పటికే సూచన చేశాం. ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తుంది” అని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ సీ.ఎం రేవంత్ రెడ్డి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన మంద అపూర్వ

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**



మినిస్ట్రీ అఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉద్యోగం చేస్తూనే, గ్రూప్-1లో విజయం సాధించిన మంద అపూర్వ తాజాగా డిప్యూటీ కలెక్టర్ గా ఖమ్మం జిల్లాలో పోస్టింగ్ కు ఎంపికయ్యారు. ముందుగా,యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ 2022 లో అఖిల భారత స్థాయిలో 646 వ ర్యాంక్ సాధించిన అపూర్వ ప్రస్తుతం ముంబైలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ విభాగంలో అసిస్టెంట్ డైరెక్టర్ గా సేవలు అందిస్తున్నారు. దేశ సేవ కోసం చేస్తున్న ప్రయత్నంలో, ఉద్యోగం చేస్తూనే గ్రూప్-1 సాధించడాన్ని “కష్టానికి తగిన ఫలితం”గా అభివర్ణించారు. ఈ విజయానికి ఆమె తల్లిదండ్రులు, భర్త, కుటుంబ సభ్యుల సహకారమే ప్రధాన కారణమని అపూర్వ తెలిపారు. మంద అపూర్వ తండ్రి ఆచార్య మంద అశోక్ కుమార్, కాకతీయ విశ్వవిద్యాలయం లో పలు పదవుల్లో, వారు యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపల్, అర్థశాస్త్ర విభాగాధిపతి, అర్థశాస్త్ర పాఠ్యప్రణాళిక చైర్మన్, అదనపు పరీక్షల నియంత్రణాధికారిగా బాధ్యతలు నిర్వహించారు.తల్లి రజని దేవి, భీమదేవరపల్లి మండలం, మాణిక్యాపూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా సేవలందిస్తున్నారు. భర్త రఘు కార్తీక్, ప్రముఖ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. అపూర్వకు ఇద్దరు అన్నయ్యలు ఉన్నారు. పెద్ద అన్నయ్య అరుణ్, అమెరికాలో సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగం చేస్తున్నారు. రెండవ అన్నయ్య అభినవ్, పూణేలోని ప్రముఖ ఫార్మసీ సంస్థలో డైరెక్టర్ గా ఉన్నారు.మంద అపూర్వ విజయంపై కే.యూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సహోద్యోగులు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.

# నేడే సద్దుల బతుకమ్మ

**హనుమకొండ జిల్లా దేవాలయ కమిటీలు, అన్ని కాలనీల కమిటీలు (జే.ఏ.సీ) సమావేశ తీర్మానం**



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ జిల్లా ఆల్ కాలనీల అభివృద్ధి కమిటీలు,ఆల్ దేవాలయ కమిటీలు (జె.ఎ.సి) ఆధ్వర్యంలో ఈ రోజు వికాస్ నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని కాలనీల కమిటీ అధ్యక్షులు, దేవాలయ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు. బతుకమ్మ పండుగ జరుపుకోవడంలో కొంత సందేహం నెలకొన్న సందర్భంలో, మెజార్టీ సిద్ధాంతులు, హనుమకొండ జిల్లా పురోహితుల అభిప్రాయం మేర సద్దుల బతుకమ్మ పండుగను నేడు 29.9.2025 సోమవారం న జరుపుకోవాలని నిర్ణయించారు. అలాగే దసరా ఉత్సవాన్ని 02.10.2025 గురువారం న జరుపుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.కావున హనుమకొండ జిల్లా ప్రజలు,మహిళా సోదరిమణులు, అన్ని కాలనీల ప్రజలు పైన తెలిపిన తేదీలలో పండుగలను జరుపుకోవాలని (జె.ఎ.సి) జెయింట్ యాక్షన్ కమిటీ విజ్ఞప్తి చేస్తోంది.

# ఎస్ఎంఎ తైక్వాండో అకాడమీకి గౌరవం

**వేముల రిషితకు 3వ డాన్ బ్లాక్ బెల్ట్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఎస్ఎంఎ తైక్వాండో అకాడమీకి చెందిన ప్రతిభావంతురాలు వేముల రిషిత ఢిల్లీలోని కోరియన్ కల్చరల్ సెంటర్ లో జరిగిన కుక్కీవాన్ ఇండియా నార్త్ బ్రాంచ్ ఆధ్వర్యంలోని హై డాన్ ట్రైనింగ్ సెమినార్, పరీక్షలో ప్రతిభ కనబరిచి 3వ డాన్ బ్లాక్ బెల్ట్ సర్టిఫికేట్ సాధించింది. ఈ సెమినార్ సెప్టెంబర్ 26 నుండి 28 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చీఫ్ కోచ్ గౌతమ్ యాదవ్ కూడా రిషితతో కలిసి శిక్షణలో పాల్గొనడం వల్ల ఆమె మరింత నైపుణ్యం అభివృద్ధి చేసుకోవడంలో సహాయపడింది. రిషితకు బ్లాక్ బెల్ట్ సర్టిఫికేట్‌ను ప్రముఖ తైక్వాండో గ్రాండ్ మాస్టర్లు సియోంగ్ రాన్ సోయెల్, డా. జోసెఫ్ లీ (చైర్మన్, కుక్కీవాన్ ఇండియా), గ్రాండ్ మాస్టర్ జిమ్మీ ప్రదానం చేశారు. తైక్వాండోలో ఉన్నత స్థాయికి చేరిన రిషిత భవిష్యత్తులో మరిన్ని మహిళా క్రీడాకారిణులకు ఆదర్శంగా నిలుస్తుందని, ఈ విజయానికి కోచ్ గౌతమ్ యాదవ్ గారి మార్గదర్శకత్వమే ప్రధాన కారణమని అకాడమీ వర్గాలు పేర్కొన్నాయి.



# విద్యారంగ సమస్యలపై భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి





**విప్లవ ఉద్యమాలకు దిక్సూచి భగత్ సింగ్‌లిసి.పి.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపెల్లి శ్రీనివాసరావు ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో 118వ జయంతి విద్యార్థులు విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి**

జై భీమ్ న్యూస్ హన్మకొండ

భారత స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలకలను గడగడలాడించి భారత యువతకు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ సి.పి.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. హన్మకొండ బాలసముద్రం సి.పి.ఐ జిల్లా కార్యాలయంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118 వ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి.పి.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల పెల్లి శ్రీనివాస రావు హాజరై భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర ఆకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమం తరంగం గా ఆంగ్లేయులపై . ఎగసిపడి యువతను స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యులు చేసిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు పన్నెండేళ్ళ కే భారత జాతి విముక్తి కోసం ఉద్యమం ప్రయాణాన్ని అవపోసన పట్టి 14 ఏళ్లకే భారత స్వతంత్ర సంగ్రామం లోకి అడుగులేసి 23 ఏళ్లకే ఉరితాళ్లు ముద్దాడిన వేగుచుక్క అని అన్నారు ధైర్యానికి దేశ భక్తికి ప్రతీకగా వీరత్వానికి మారుపేరుగా నవతరానికి భగత్ సింగ్ ఒక స్ఫూర్తిగా నిలిచాడని ఆయన పేర్కొన్నారు జూలియన్ వాలాబాగ్. దారుణాలు చూసి రగిలిపోయి సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకులపై ఉద్యమాన్ని మహా ఉద్యమంలో సాగించాడు సహాయక నిరాకరణ. ఉద్యమంలో పాల్గొని 1926లో నవజీవన్ భారత్ సభ అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటు చేసి యువత ను ప్రోత్సహించాడు హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను స్థాపించి స్వాతంత్ర పోరాటాన్ని కొనసాగించాడు అని అన్నారు నేటి విద్యార్థులు యువత ఆయన స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు ఆనాటి వారి త్యాగాలను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చరిత్రను వక్రీకరించుతున్నదని.విద్యను సైతం కాషాయీకరణ చేస్తూ అమరుల త్యాగాలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు మత చాందస వాద విధానాలు సామ్రాజ్య వాద దోపిడి పాలసీపై తిరుగుబాటు చేసేందుకు త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత విద్యార్థులు అంతరాల వ్యవస్థను ధ్వంసం చేస్తూ సమాజ మార్పు కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, బి.కే. యం. యు గౌరవ అధ్యక్షులు ఏదునూరి వెంకటరాజం, హరసం రాష్ట్ర కార్యదర్శి పల్లేరు వీరస్వామి, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టపాక రవి, డి హెచ్ పి హెచ్ జిల్లా అధ్యక్షులు మధ్యల ఎల్లేష్, బి. కే. యం. యు బాధ్యులు మునిగాల బిక్షపతి, ఏ. ఐ.ఎస్.ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బుజ్జి జ్యోతి. ప్రజా సంఘాల నాయకులు పసునూరి సునీల్, అల్వాల రాజు, హుస్సేన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన యం. సాంబరెడ్డి, పి. జైపాల్, పి. లక్ష్మారెడ్డి, డి. వెంకటేశ్వర్లు, యం. సాంబయ్య, కె. వెంకన్న, డి. సమ్మిరెడ్డి, యం. లక్ష్మీ నారాయణ, పి. శ్రీనివాస్ రాజు, ఎస్. సదయ్య లు అదివారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.

## దళిత కవి గుర్రం జాషువా 130వ జయంతి ఉత్సవాలు




హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

హనుమకొండ జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్, రామ్‌నగర్‌లో ఆదివారం దళిత కవి నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా 130వ జయంతి ఉత్సవాలను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షుడు దూడపాక రాజేందర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ 1895 సెప్టెంబర్ 28న గుంటూరు జిల్లాలోని చాటగడ్డపాడు గ్రామంలో జన్మించిన జాషువా చిన్ననాటి నుంచే కుల వివక్షను ఎదుర్కొన్నారు. చదువుకునే రోజుల్లో అగ్రవర్ణాల విద్యార్థుల హేళనలకు లొంగకుండా, ధైర్యంగా ప్రతిస్పందించారు. 1910లో మేరీని వివాహం చేసుకొని, ఉపాధ్యాయునిగా పనిచేసినా, ఆ తరువాత ఉద్యోగాన్ని వదిలి రచనలతో జీవితాన్ని కొనసాగించారు. 1915%-%16లో సినిమాలకు కథలు రాశారు. 1928%-%42 మధ్య గుంటూరు హైస్కూల్‌లో తెలుగు పండితుడిగా సేవలందించారు. ఆయన రచనలు సమకాలీన భావకవిత్వానికి భిన్నంగా, సమాజోపయోగ దృక్పథంతో సాగాయి. కుల వివక్షను ఎదుర్కొంటూ కవిత్వాన్ని ఆయుధంగా మార్చుకున్న ఆయన, సమాజంలో మార్పుకు దీపస్తంభంగా నిలిచారు అని పేర్కొన్నారు. అలాగే సంపత్ మాట్లాడుతూ భవిష్యత్తులో సామాజిక అణచివేతకు గురవుతున్న వారందరికీ జాషువా ఒక దిక్సూచి. ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడే నిజమైన ఆశయసాధన సాధ్యమవుతుంది. ఆయనకు ఘన నివాళి అర్పించడం ఇదే నిజమైన పర్వదినం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఐత మారుతి, సిఐటియు నాయకులు ఆలకుంట మల్లయ్య, మామిడి రాజు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడు

**మతోన్మాద శక్తులను ఓడించడమే నిజమైన నివాళి**
**ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు**

వరంగల్ జై భీమ్ న్యూస్




భారత స్వాతంత్ర్య పోరాటంలో విప్లవమూర్తిగా నిలిచిన షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడు అని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వాలి ఉల్లా ఖాద్రి పేర్కొన్నారు. భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా వరంగల్ కరీంబాద్‌లోని భగత్ సింగ్ విగ్రహం వద్ద ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ వాలి ఉల్లా ఖాద్రి పూలమాల వేసి నివాళులర్పించారు. తరువాత మాట్లాడిన ఆయన, భగత్ సింగ్ 12 ఏళ్ల వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో అడుగుపెట్టి, 23 ఏళ్లకే ప్రాణత్యాగం చేసి దేశభక్తి జ్వాలను రగిలించిన మహా సమరయోధుడు అని గుర్తుచేశారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్, 1931 మార్చి 23న తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్‌లతో కలిసి ఉరిశిక్షకు గురై అమరులయ్యారని తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో భగత్ సింగ్ అగ్రగణ్య విప్లవకారుడని, అందుకే ఆయనను దేశ ప్రజలు 'షహీద్'గా గౌరవిస్తారని చెప్పారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్‌కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మస్కా సుధీర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లాదెళ్ల శరత్, యాకుబ్ పాషా, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## భవానీమాత అలంకరణతో ప్రత్యేక పూజలందుకున్న భద్రకాళి అమ్మవారు

**అమ్మవారిని దర్శించుకున్న భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు దంపతులు, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ దంపతులు**





వరంగల్ జై భీమ్ న్యూస్

వరంగల్ మహానగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రులు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం అనంతరం అమ్మవారిని భవానీమాతగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు భోగమూ, మోక్షమూ కలుగుతాయని శాస్త్రంలో చెప్పబడినందున అమ్మవారిని భవానీ రూపంలో అలంకరించినట్లు అర్చకులు వివరించారు. సాయంత్రం వైభవంగా జరిగిన రథోత్సవంలో అనేకమంది భక్తులు పాల్గొని రథాన్ని లాగుతూ అమ్మవారిని దర్శించుకున్నారు. జీవన రథం సాఫీగా సాగాలనే సంకల్పంతో భక్తులు పోటీ పడి రథసేవలో పాల్గొన్నారు. రేపు అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు మాట్లాడుతూ, మూలా నక్షత్రం రోజున అక్షరాభ్యాసం చేయరాదని, ఆ రోజున సరస్వతీ ఆరాధన జరిపితే అనుగ్రహం లభిస్తుందని, పిల్లల అక్షరారంభం మాత్రం ఇతర శుభముహూర్తాలలో జరిపుకోవాలని సూచించారు. మాఘ శుద్ధ పంచమి రోజున అందరూ అక్షరారంభం చేసుకోవచ్చని తెలిపారు. ఆదివారం ఉభయదాతలుగా జోషుల కామేశ్వర శర్మ%-%కిరణ్ మణి దంపతులు, బాకరాజు చంద్రశేఖరరావు%-%రాజశ్రీ దంపతులు వ్యవహరించారు. పూజ అనంతరం ఆలయ ఈ.ఓ రామల సునీత దాతలకు వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖుల్లో భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు దంపతులు, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ దంపతులు ఉన్నారు. వీరికి ఆలయ ధర్మకర్తలు, ఈవో రామల సునీత, ప్రధాన అర్చకులు శేషు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహాదాశీర్వచనం చేసి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో హరికథ, భక్తి సంగీతం, కర్ణాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంతగానో అలరించాయి.

## నేటి ప్రజావాణి రద్దు : జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి

జై భీమ్ న్యూస్ వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టరేట్లో సోమవారం (29.09.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టరేట్‌కు రావద్దని కోరారు.

## సోమవారం రోజునే బతుకమ్మ పండుగ జరపాలి : తెలంగాణ అర్చక సమాఖ్య



హన్మకొండ జిల్లా జేసి భీమ్ న్యూస్

బతుకమ్మ పండుగ శాస్త్రాలకు సంబంధించినది కాదని, ఇది కేవలం ఆచారానికి సంబంధించిన పండుగ మాత్రమేనని తెలంగాణ అర్చక సమాఖ్య స్పష్టం చేసింది. హనుమకొండలో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో అర్చక సమాఖ్య నాయకులు మాట్లాడుతూ, పండుగ ప్రారంభమైన తొమ్మిదవ రోజుననే సద్దుల బతుకమ్మ నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సమాఖ్య నాయకుడు గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జరిగే పండుగకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా ఏడవ రోజు భవాని మాత అలంకారంలో ఉన్న అమ్మవారిని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆదివారం సాయంత్రం దర్శించుకున్నారు. మంత్రిని ఆలయానికి విచ్చేసిన వెంటనే ఆలయ చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరు మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, మూగ శ్రీనివాసరావు, ఈఓ రామల సునీత, అర్చకులు శ్రీ భద్రకాళి శేషు పూర్ణకుంభంతో, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. తరువాత ఆలయ స్నపన మండపంలో అర్చకులు, వేదపండితులు ప్రత్యేక మహదాశీర్వచనం నిర్వహించి, మంత్రికి అమ్మవారి శేష వస్త్రాలను బహూకరించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి దేవాలయంలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి చిన్నారులను అభినందించారు.





జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఎస్టి నుండి లంబాడీలను తొలగించాలనే డిమాండ్ పై అన్ని పార్టీల వైఖరి చెప్పాలి

**మహబూబాబాద్ లంబాడీల ఆత్మగౌరవ సభ లో ఎల్. జేఏసీ కన్వీనర్ జాటోత్ కిషన్ నాయక్, జైసింగ్ రాథోడ్ డిమాండ్**



**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

మహబూబాబాద్ కేంద్రంలో నిర్వహించిన లంబాడీల ఆత్మగౌరవ సభకు అతిధులుగా పాల్గొని లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్ .జె ఏ సి) రాష్ట్ర కన్వీనర్ జాటోత్ కిషన్ నాయక్ మరియు జైసింగ్ రాథోడ్ ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడి గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ప్రజాస్వామికమైన చట్ట వ్యతిరేకమైన రాజ్యాంగ వ్యతిరేకమైన డిమాండ్ చేస్తున్న కొద్దిమంది కోయ గొంతుకు చెందిన నాయకుల వైఖరిపై అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు అన్ని పార్టీల్లో పనిచేస్తున్న లంబాడి ప్రస్తుత మరియు మాజీ ఎంపీలు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు వారి యొక్క పార్టీల అధిష్టానంతో లంబాడి లపై వారి వైఖరిని స్పష్టం చేయించాలని లేనియెడల లంబాడి ఆత్మగౌరవం పేరిట రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆత్మగౌరవ సభలు సమావేశాలకు హాజరు కాకుండా ఉంటే మంచిదని సూచించారు. అన్ని పార్టీల వారు లంబాడీలను ఐక్యం కాకుండా ఎక్కడికక్కడ కట్టడి చేయడాన్ని లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని త్వరలోనే రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాలలో నిర్మాణాలు పూర్తి చేసి చలో హైదరాబాద్ పేరిట ఐదు లక్షల మందితో లంబాడీల ఆత్మగౌరవ సభను నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ వరంగల్ జిల్లా నాయకులు అజ్మీర వెంకట్, లావుడియా రాజు నాయక్, బానోత్ భాస్కర్ నాయక్ , లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ మహబూబాబాద్ జిల్లా నాయకులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, భానోత్ మంగీలాల్ నాయక్, అర్జున్ చౌహాన్ సునీల్ నాయక్, ధరావత్ కిషన్ నాయక్, దరావత్ జైసింగ్ నాయక్, బానోత్ మహేందర్ నాయక్ పాల్గొన్నారు.

## 33/11 కే వి సబ్ స్టేషన్ భూమి పూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**జై భీమ్ న్యూస్ పర్వతగిరి:**

పర్వతగిరి మండలం జమాలపురం గ్రామంలో 33%ఎజ% సబ్ స్టేషన్కు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ప్రజల సంక్షేమల కోసం ఎన్నో పథకాలను అమలులోకి తీసుకువచ్చి ఆచరణ చేస్తున్నామని.. రైతుల ఇబ్బందులను గమనించి 24 గంటల కరెంట్ అందిస్తూ అందులోని లోటుపాట్లను గుర్తించి ప్రస్తుతం ఉన్న సబ్ స్టేషన్ లపై భారం పడకుండా ప్రత్యేక చొరవతో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సహకారంతో ప్రోసిడింగ్ లు తీసుకు రావడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను బిఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేక అసత్యపు ప్రచారాలు చేస్తుందని అన్నారు. కేసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ల కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర సంపాదన లక్షల కోట్లు దోచుకుని రైతులకు తెలంగాణ ప్రజలకు పంగనామం పెట్టి ఇప్పుడు ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడిగా తెలంగాణ భవిష్యత్తును ఆలోచించి ఎన్నో నూతన సంస్కరణలు చేస్తున్నారని అన్నారు. రిజర్వేషన్ల విషయంలో కొంతమేర గందరగోళం జరగడం అనుకున్న విధంగా రిజర్వేషన్లు స్థానికంగా రాకపోవడం బాధాకరమని ఈ విషయాన్ని సిఎస్ దృష్టికి తీసుకువెళ్లి ఏమైనా పరిష్కారం దొరుకుతుందో న్యాయం జరుగుతుందో అని చూస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ వీడియో ఆపరేషన్ ఇంచార్జీ డిఈ ఆపరేషన్ ఆనంద్ స్థానిక ఎమ్మార్వో వెంకటస్వామి, ఈఈ వెంకటరమ్ నాయక్ ,ఏడిఈ తిరుపతి, డిఈ ఈ కన్స్ట్రక్షన్ హరిజ్య నాయక్, ఏడి కన్స్ట్రక్షన్ రాజు, ఏనుగల్లు ఏఈ శివకుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ జిల్లా కనకయ్య నాయక్,అత్తి కుమారస్వామి జున్ను కనకయ్య , జిల్లా హరీష్ కనకరాజు, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ గా ఎంపికైన సంఘాల జెశ్వంత్ రాజ్

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**



హన్మకొండ జిల్లా భీమారం వాస్తవ్యులు సంఘాల రవి ప్రసన్న ల కుమారుడు సంఘాల జేశ్వంత్ రాజ్ డీఎస్పీ గా ముఖ్య మంత్రి చేతుల మీదుగా శనివారం నియామక పత్రాలు అందుకున్నారు. ఇటీవల ప్రకటించిన గ్రూపు 1 ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో మల్టీ జోన్ 1 లో 139 ర్యాంక్ సాధించినాడు.ఈ సందర్భంగా తల్లి దండ్రులు కుటుంబ సభ్యులు, బందు మిత్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## రిలే నిరాహార దీక్షను తాత్కాలికంగా విరమింప చేసిన ఈటల





**జై భీమ్ న్యూస్ మేడ్చల్**

ఘట్కేసర్ ఉమ్మడి మండల రైతు రుణమాఫీ సాధన సమితి వారు చేస్తున్న రిలే నిరాహార దీక్షను తాత్కాలికంగా విరమింపజేసిన ఎంపీ ఈటల రాజేందర్. ఘట్కేసర్ సొసైటీ నుంచి ఒక్కరికి కూడా రుణమాఫీ జరగలేదు. ఈ గవర్నమెంట్ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రెస్ మీట్లు పెట్టడానికి, సంబరాల చేసుకోవడానికి రుణమాఫీ సరిపోయింది కానీ ఆచరణలో రుణమాఫీ జరగలేదు అని ఈటల హేద్దావ చేశారు. ఘట్కేసర్ రైతులు జేఏసీ గా ఏర్పడి 19 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ దీక్ష గురించి వ్యవసాయ శాఖ మంత్రి, వ్యవసాయ కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి తో కూడా మాట్లాడారు... వారు చేస్తాం అని చెప్పారు. రైతులు సచివాలయం దగ్గర ధర్నా కూడా చేశారు. ధర్నా సందర్భంగా కూడా మాట్లాడారు అక్కడ కూడా చేస్తామని చెప్పారు. దసరా, బతుకమ్మ తెలంగాణకు గొప్ప పండుగలు కాబట్టి 19 రోజులుగా చేస్తున్న ఈ దీక్షను తాత్కాలికంగా విరమించి మళ్లీ మంత్రులతో అధికారులతో మాట్లాడుతానని చెప్పి రైతాంగానికి నచ్చజెప్పి విరివింపచేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నా రేవంత్ రెడ్డి ఆనాడు ఈ ప్రాంతానికి ఎంపీగా ఉన్నారు. రాజకీయంగా బిక్ష పెట్టిన మల్కాజిగిరి పార్లమెంట్, దాంతో వచ్చిందే ముఖ్యమంత్రి పదవి. ఆ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు... 8 కోట్ల రూపాయలు రైతాంగానికి చెల్లించలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమానికైనా సిద్ధపడతాం అని ఈటల హెచ్చరించారు.

## భారీ చోరీకి పాల్పడ్డ ముఠా సభ్యుల అరెస్టు

**నిజామాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**




నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వరుస చోరీలకు పాల్పడిన ఐదుగురు సభ్యుల ముఠాను పోలీసులు పట్టుకున్నారు. తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దోపిడీలు జరిపిన ఈ గ్యాంగ్ గత ఐదు రోజుల్లో ఐదో పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకింట్లో భారీ చోరీ చేసింది. ఈ ఘటనపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టిన పోలీసులు, సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి నగదు, బంగారు నగలు సహా విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. దొంగిలించిన డబ్బుతో జల్సాలు చేయడమే వీరి వృత్తిగా పెట్టుకున్నారని పోలీసులు తెలిపారు. ఈ ముఠా అరెస్టుతో నగరంలో చోరీల భయాందోళన తగ్గిందని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. స్థానికులు జాగ్రత్తలు పాటించాలని, ఇంటికి తాళం వేసే సమయంలో భద్రతా చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు.

## బతుకమ్మ చీరలపై మాజీ ఎమ్మెల్యే గండ్ర విమర్శ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా జై భీమ్ న్యూస్**



మహిళలకు వాగ్దానం చేసిన బతుకమ్మ చీరలు ఎక్కడన్న ప్రశ్నతో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రతి సంవత్సరం పండుగల సందర్భంలో మాజీ సీఎం కేసీఆర్ ముస్లింలకు రంజాన్ తోఫా, క్రైస్తవులకు క్రిస్మస్ కానుక, మహిళలకు బతుకమ్మ చీరలు అందజేసి సంప్రదాయం కొనసాగించారని, కానీ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట తప్పిందని ఆయన ఆరోపించారు. "కేసీఆర్ ఒక్క చీర ఇచ్చారు, మేము రెండు చీరలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం%ొ% ఇప్పుడు ఒక్క చీర కూడా ఇవ్వకపోవడం మహిళలతో మోసం" అని గండ్ర తీవ్రంగా విమర్శించారు. అధికారులను అడిగితే చీరలు గోదాంల్లో ఉన్నాయని, కానీ ప్రభుత్వం నుంచి ఆదేశాలు లేవని చెబుతున్నారని వెల్లడించారు. దీంతో మహిళల పట్ల ప్రభుత్వ గౌరవం ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోందన్నారు. "అధికారంలోకి రావడానికి మహిళలకు వాగ్దానాలు చేసి%ొ% ఇప్పుడు వెనక్కి తగ్గడం న్యాయమా?" అని గండ్ర ప్రశ్నించారు.

## నెంబర్ ప్లేట్ల మార్పుపై ఆందోళన వద్దు

**జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా జై భీమ్ న్యూస్**




నెంబర్ ప్లేట్ల మార్పుపై వాహనదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ స్పష్టం చేశారు. పాత వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు (హెచ్.ఎస్.ఆర్.పి) ఈ నెల 30లోగా తప్పనిసరిగా అమర్చుకోవాలని, లేకపోతే జరిమానాలు విధిస్తారనే ప్రచారం వాస్తవం కాదన్నారు. ప్రస్తుతం నెంబర్ ప్లేట్ల మార్పు అంశం ప్రభుత్వ పరిశీలనలోనే ఉందని, ఇప్పటివరకు ఎటువంటి ఆదేశాలు రాలేదని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని వాహనదారులకు సూచించారు.

## యువకుడు అదృశ్యం.. మడికొండ పోలీసులు కేసు నమోదు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



రామచంద్రాపురం గ్రామానికి చెందిన దుగ్గిరాల బుచ్చిరెడ్డి (26) గత ఐదు రోజులుగా గల్లంతయ్యాడు. ఈ మేరకు యువకుడి తండ్రి దుగ్గిరాల సమ్మయ్య మడికొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, సెప్టెంబర్ 28వ తేదీ ఉదయం 11.30 గంటల సమయంలో బుచ్చిరెడ్డి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని తెలిపారు. ఇంట్లో వివాహ సంబంధ విషయాలపై వాగ్వాదం జరిగిన తరువాత ఆవేశంతో ఇంటిని విడిచి వెళ్లిపోయాడని తండ్రి పోలీసులకు వివరించారు. ఫిర్యాదు స్వీకరించిన మడికొండ ఎస్‌ఐ పి. రాజ్‌కుమార్ క్రైమ్ నంబర్ 255/2025 కింద "మాన్ మిస్సింగ్" కేసు నమోదు చేసి, ఎఫ్‌ఐఆర్ జారీ చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## తిమ్మాపూర్ గ్రామ పంచాయితీకి గర్వకారణం : శివకృష్ణ విజయగాథ

**హనుమకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఎల్కతుర్తి మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్న శివకృష్ణ ఇటీవల నిర్వహించిన పోటీపరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరచి అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాన్ని సాధించారు. కష్టపడితే సాధ్యం కానిది ఏదీ లేదని నిరూపించిన వ్యక్తి శివకృష్ణ. ఉద్యోగ బాధ్యతలతో పాటు చదువుపై చూపిన పట్టుదల, క్రమశిక్షణ ఈ విజయానికి కారణమైంది. ఆయన సాధించిన ఈ విజయం కేవలం వ్యక్తిగత పురోగతి మాత్రమే కాక, గ్రామానికీ ఒక గౌరవకారణం. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ు మన పంచాయితీ కార్యదర్శి ఎప్పుడూ ప్రజలతో మమేకమై పని చేస్తారు. ఇప్పుడు సాధించిన ఈ విజయం యువతకు ప్రేరణగా నిలుస్తుంది. శ్రమ, ఆత్మవిశ్వాసం ఉంటే ఎవరికైనా ఉన్నత స్థానాలు అందుబాటులోకి వస్తాయి" అని అభిప్రాయపడ్డారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు, సహోద్యోగులు శివకృష్ణకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే ప్రత్యేక సాంస్కృతిక పండుగ

**తెలంగాణ మహిళల గౌరవం, ఆత్మస్థైర్యం, ఆరాధన అంతా బతుకమ్మలో ప్రతిబింబిస్తాయి**

**బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలోని బట్టుపల్లి గ్రామ చెరువు దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహన్నీ ఆవిష్కరించి మహిళా మణులతో కలిసి బతుకమ్మ ఆడిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే ప్రత్యేక సాంస్కృతిక పండుగ. మహిళలు అతి భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంతో బతుకమ్మను ఆడుతూ పాటించడం మన సంప్రదాయానికి, సంస్కృతికి గుర్తింపు. తెలంగాణ మహిళల గౌరవం, ఆత్మస్థైర్యం, ఆరాధన అంతా బతుకమ్మలో ప్రతిబింబిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది. ఇలాంటి పండుగల ద్వారా గ్రామీణ, పట్టణ సమాజంలో ఐక్యత, ఆనందం, ఆధ్యాత్మికత పెంపొందుతుంది. మన భవిష్యత్ తరాలకు సాంప్రదాయాల విలువను తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత.. బట్టుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహం ఈ ప్రాంతానికి ఒక సాంస్కృతిక చిహ్నంగా నిలుస్తుంది. ప్రతి ఏడాది ఇక్కడ భక్తి, ఆనందాల నడుమ బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరగాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో బతుకమ్మ విగ్రహ దాత మహబూబ్ రెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు గుర్రపు జ్యోతి, మండల మహిళ అధ్యక్షురాలు నీలం రజిని, మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు రాజారపు స్వామి, జక్కుల సదానందం, శ్రీనివాస్ రెడ్డి, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మల్లంపల్లి యువ ప్రతిభ భూమా నందినికి ప్రతిష్టాత్మక అవార్డు



**వరంగల్ జిల్లా (దుగ్గొండి) జై భీమ్ న్యూస్**

దుగ్గొండి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన భూమా నందిని అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. చిన్న వయస్సులోనే అసాధారణ ప్రతిభను ప్రదర్శించిన నందినికి ఇటీవల యంగ్ ఛాంపియన్ అవార్డుతో పాటు వరల్డ్ రికార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్ సర్టిఫికేట్ ను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఫైన్ ఆర్ట్స్ అండ్ అవార్డ్స్ (నిఫా) ప్రదానం చేసింది. ఈ అవార్డులు సెప్టెంబర్ 22న న్యూ ఢిల్లీలోని భారత మండపం వేదికగా జరిగిన ఘనమైన కార్యక్రమంలో నందినికి ప్రముఖులు అందజేశారు. చిన్న వయస్సులోనే ప్రతిభాపాటవాలతో ఇంతటి గౌరవాన్ని సొంతం చేసుకోవడం నందిని పట్టుదల, కష్టపడి పనిచేసే నైపుణ్యం, అద్భుత ప్రతిభకు నిదర్శనమని సహచరులు ప్రశంసించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని నందినిని బీజేపీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో ఆమె మరింత ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. మల్లంపల్లి గ్రామ యువతికి ఇది గర్వకారణమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు

**విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేసిన ఎమ్మెల్యే నాగరాజు**

**పర్వతగిరి జై భీమ్ న్యూస్**





పర్వతగిరి మండల పరిధిలోని జమలాపురం గ్రామం నందు 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి ఎమ్మెల్యే నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ %-% జమలాపురం గ్రామం పరిధిలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటవడం ఒక చారిత్రాత్మక సంఘటన. ఈ సబ్‌స్టేషన్ ప్రారంభం కావడంతో పర్వతగిరి మండలం మరియు పరిసర గ్రామాలకు స్థిరమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా లభిస్తుంది. వ్యవసాయం, గృహోపయోగం, చిన్నపాటి పరిశ్రమలు అన్నీ దీనివల్ల లాభపడతాయి. విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇది శాశ్వత పరిష్కారం కానుంది. రైతులు భూగర్భ జలాలను సాగు కోసం సులభంగా వినియోగించుకునేలా, విద్యార్థులు అడ్డంకులు లేకుండా చదువుకునేలా, గ్రామాలు అభివృద్ధి దిశగా వేగంగా పయనించేలా ఈ సబ్‌స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి సక్రమంగా మౌలిక వసతులు అందించడానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు... ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన బతుకమ్మ వేడుకలు

**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్ జిల్లా యంత్రాంగం, మహా నగర పాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ లో ఆదివారం నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ హాజరు కాగా, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చహత్ బాజ్ పాయి, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, మహిళ ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని తంగేడు పూలు, గునుగు పూలు, బంతిపూలు, చామంతులతో అందంగా పేర్చి మహిళలందరితో ఒక చోట కూడి చప్పట్లతో నృత్యాలు చేస్తూ సందడి బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మహిళలతో కలసి స్వయంగా బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యం చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక విశిష్టతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను, రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 10 జిల్లాల్లో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు, ఈ వేడుకలు మన వరంగల్ పట్టణంలో %-% చారిత్రక వేయ్యి స్తంభాల గుడి నుండి ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. బతుకమ్మ అనేది కేవలం పూల పండుగ కాదని%-%ఇది ఆడబిడ్డల ఆశయాల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ, భూదేవికి సమర్పించే నైవేద్యమని, ఇది తల్లి, చెల్లి, అమ్మాయిల ప్రతి మదిలో మెదలే గౌరవానికి నిలువెత్తు గుర్తని మంత్రి అన్నారు. సంప్రదాయం ఆధునికతల మేళవింపుగా, సంస్కృతి, ప్రకృతి, పర్యాటకంతో మమేకమయ్యేలా, సకల జనుల సమ్మేళనంతో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. 9 రోజులు అమ్మవారిని కొలుసుకుంటామని అన్నారు. “బతుకు చైతన్యం %-% బతుకమ్మ ఆరాధనం” అన్నట్లుగా, ఇది తెలంగాణ ఆడబిడ్డల గొంతులో ఊసెత్తే ఉయ్యాల పాట అన్నారు. బతుకమ్మ వెనక సైంటిఫిక్ రీసన్ ఉంది. ఎన్నో ఔషధ గుణాలున్న బతుకమ్మ పూలతో చెరువులు శుద్ధి అవుతాయి. తంగేడు, గునుగు, కట్ల పూలు యాంటీ బయోటిక్. పంటలిచ్చిన చెరువులను మొక్కుకోవడం బతుకమ్మ ఆచారం. తాగునీళ్లు కూడా గతంలో చెరువులు ఇచ్చేవి. చెరువులకు కృతజ్ఞతా భావం తెలపడమే బతుకమ్మ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. మన ఘనత ప్రపంచం మొత్తం తెలిసేలా, గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సలో నమోదు అయ్యేలా సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించబోయే బతుకమ్మ పండుగను ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్నామని ఈ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో మహిళలు, రైతులు బాగుండాలని కోరుకుంటున్నారని, వారికి మనమందరం కృతజ్ఞతలు తెలిపాలని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ముఖ్యమంత్రి కి ఉండాలని, తెలంగాణ శస్యశామలంగా వెలసిల్లాలని కోరారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మంత్రి ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ సీ.ఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా వరంగల్ మహా నగర ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శు భాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, పండుగలకు పెద్దపీట వేయడం ముదావహమని అన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజలందరినీ ఏకం చేసిన పండగ బతుకమ్మ అని అన్నారు. సద్దుల బతుకమ్మ ఆదుకోవడానికి మహిళలకు ఇబ్బందులు కలుగకుండా బల్దియా తరపున లైటింగ్, డస్టింగ్, బతుకమ్మ విగ్రహాలకు కలరింగ్ తదితర అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. నగర ప్రజల సౌకర్యం కొరకు ఈ నెల 29, 30 తేదీల్లో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు బల్దియా ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ లోని 16 ప్రధాన ప్రాంతాల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దీనితోపాటుగా దసరా ఉత్సవాలకు కూడా ఏర్పాట్లు పెద్దఎత్తున చేస్తున్నామని అన్నారు. మహిళలకు ప్రకృతికు, పూలకు ముడిపడే పండుగ బతుకమ్మ అని అన్నారు. మన పండుగ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక ఆడపడుచులు ఔన్నత్యానికి సూచికాని తొమ్మిది రోజులపాటు ఆడబిడ్డలు అందరూ కలసి తీరక్క పూలు బతుకమ్మలుగా పేర్చి ఆడుకునే గొప్ప పండుగ అన్నారు. రంగురంగుల పూలతోనే బతుకమ్మను చేసుకొని గౌరమ్మను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది అని అన్నారు. మన పూర్వీకులు మనకు ఇచ్చే సంప్రదాయంలో పూలను చెరువులో నిమజ్జనం చేయడం వల్ల నీటిలోని కలుషితాలు పోయి శు భ్రమవుతుందన్నారు. జిల్లా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూలి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా పూలను పూజించి దేవతలుగా చూసుకొని గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి కొండా సురేఖకు, మేయర్ గుండు సుధారాణి, కమీషనర్ చాహత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ లకు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బైరబోయిన ఉమా, భోగి సువర్ణ, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, పోశాల పద్మ, డి.ఆర్. ఓ విజయలక్ష్మి, ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిల్లా అధికారులు, తహశీల్దార్, మెప్మా సిబ్బంది, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని పట్టా చేసుకున్న ఎమ్మార్వో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్‌పై ఆరోపణలు

**రెబ్బెన జై భీమ్ న్యూస్**



రెబ్బెన మండలం కిష్టాపూర్ గ్రామంలో ప్రభుత్వ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నాడనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. ఈ వ్యవహారంలో రెబ్బెన ఎమ్మార్వో కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ దుర్గం జానయ్య పేరు వినిపిస్తోంది. స్థానికుల ఆరోపణల ప్రకారం, ఆయన ప్రభుత్వ భూమిని అన్యాయంగా పట్టా చేసుకోవడంతో పాటు రైతుబంధు, రైతుభరోసా వంటి ప్రభుత్వ పథకాల లబ్ధులు కూడా పొందుతున్నారని చెబుతున్నారు. అంతేకాకుండా, రేషన్ కార్డుతో రేషన్ సరుకులు కూడా తీసుకుంటున్నారని సమాచారం. ఈ విషయాన్ని దుర్గం శ్రీనివాస్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా, ఆర్టీఐ (ఆర్టీఐ) ద్వారా సంబంధిత వివరాలను సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. “ప్రభుత్వ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకున్న ఈ అవినీతి అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని” స్థానికులు కోరుతున్నారు.

## మానవత్వం చాటుకున్న వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**

రోడ్డు ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ యువకులకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు బాసటగా నిలిచారు. ఆదివారం ఉదయం కొత్తపల్లి మండలం రానిపూర్ కు చెందిన ఇద్దరు యువకులు వినోద్ రెడ్డి అవినాష్ ద్విచక్ర వాహనంపై కరీంనగర్ కు వస్తుండగా కొత్తపల్లి శివారులో కుక్క అడ్డు రావడంతో దాన్ని తప్పించబోయి కింద పడ్డారు. దీంతో స్వల్పంగా గాయపడ్డారు. అదే సమయంలో కరీంనగర్ నుంచి కొత్తపల్లి ప్రజా కార్యాలయానికి వస్తున్న వెలిచాల రాజేందర్ రావు రోడ్డు ప్రమాదాన్ని గమనించి ఘటన స్థలం వద్ద ఆగారు. వెంటనే అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి వారిద్దరీని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తన కార్యాలయ సిబ్బంది ద్వారా తరలించారు. వారికి మెరుగైన వైద్య సేవలందించాలని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో రాజేందర్రావు మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ తమను వెంటనే ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వెలిచాల రాజేంద్ర రావుకు వినోద్ రెడ్డి అవినాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వేయిస్తంభాల గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని దంపతులు



**వరంగల్ జై భీమ్ న్యూస్**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా వేయి స్తంభాల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంఎల్ఏతో పాటు ఆయన సతీమణి నాయిని నీలిమ రెడ్డి, కుమార్తె, అల్లుడు డాక్టర్ నాయిని గోదా విష్ణు రెడ్డి అమ్మవారి సన్నిధిలో చండీ హెూమం నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఇంతకుముందు కుటుంబ సభ్యులు కలిసి రుద్రేశ్వర ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## టికెట్ ధరలు పెంచొద్దు సార్..

### చిన్న నిర్మాతలు నష్టపోతారు: నారాయణమూర్తి

సినిమా టికెట్ల ధరల పెంపును తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని, ఈ విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని సీనియర్ నటుడు ఆర్. నారాయణమూర్తి అన్నారు. “టికెట్ ధరలు పెంచను, మిడ్ నైట్ షోలను అనుమతించను అని అసెంబ్లీలో స్పష్టంగా చెప్పిన సీఎం రేవంత్ రెడ్డికి సెల్యూట్ చేస్తున్నా. దయచేసి ఇదే మాట మీద నిలబడాలని కోరుతున్నా” అని ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. సినిమా టికెట్ల ధరలు పెంచడం వల్ల సామాన్య ప్రేక్షకులు తీవ్రంగా ఇబ్బంది పడతారని నారాయణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. “సామాన్యుడికి అందుబాటులో ఉన్న ఏకైక వినోదం సినిమా మాత్రమే. అలాంటి సినిమా టికెట్ రేట్లు పెంచితే వారు వినోదానికి దూరమవుతారు. అంతేకాకుండా, ఈ ధరల పెంపు వల్ల పెద్ద సినిమాలకు ప్రయోజనం చేకూరవచ్చేమో కానీ, చిన్న చిత్రాల నిర్మాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. దయచేసి టికెట్ ధరలు పెంచవద్దు సార్” అని ఆయన ప్రభుత్వాలను కోరారు.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

## భారత్ భవిష్యత్తు వివిధ చేతుల్లోనే - బాలవికాస సంస్థ పిలుపు






**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ప్రపంచ మార్పుల్లో యువత కీలక పాత్ర వహించాలని, వారు నైపుణ్యాలను పెంచుకుని సమాజానికి సేవ చేయాలని బాలవికాస్ సంస్థ పిలుపునిచ్చింది. ఆదివారం హైదరాబాద్‌లోని బాలవికాస్ ట్రైనింగ్ సెంటర్‌లో జరిగిన యువత సదస్సులో ప్రముఖులు పాల్గొన్నారు. ఫౌండర్ చైర్‌పర్సన్ బాలా తెరెసా మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. విద్యతో పాటు నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం సాధించాలి. సామాజిక బాధ్యతలతో ముందుకు సాగితేనే భారత్ అభివృద్ధి సాధిస్తుంది"లి అని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శారద మాట్లాడుతూ ఒక మేథావి యువతే సమాజాన్ని మార్చగలడు. ఉద్యోగాలు మాత్రమే కాకుండా ఆవిష్కరణల వైపు యువత దృష్టి సారించాలి అని సూచించారు. సంస్థ అధ్యక్షులు చంద్రగాడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడితే సమాజంలో మార్పు తీసుకురాగలడు. విద్యతో పాటు విలువలు పెంపొందించుకోవాలి"లి అని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాల నుండి సుమారు 2,000 మంది యువత పాల్గొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్, లీడర్‌షిప్, ఉద్యోగావకాశాలపై నిపుణులు ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. యువతలో ఉత్సాహం, ప్రేరణ నింపిన ఈ కార్యక్రమం స్థానికంగా విశేష ఆదరణ పొందింది.

## యువత ప్రభావానికి క్రీడాలు దోహదం

**యువతను ఐక్యపరచడం కోసం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన రఘువంశీ గౌడ్**

**క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి**



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

యువత క్రీడల్లో రాణించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.ఐనవోలు మండల కేంద్రంలో దసరా నవరాత్రీ ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం రఘువంశీ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన టోర్నమెంట్ ను దయాకర్ రావు ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల్లో రాణించి వారి ప్రతిభ చాటుకోవాలన్నారు. యువతను ప్రోత్సహించి ఇలాంటి టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న నిర్వాహకులు రఘువంశీ గౌడ్ ను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తంపుల మోహన్, ఎన్నికల ఇంచార్జ్ గుజ్జు గోపాల్ రావు, రాంమూర్తి, మాజీ సర్పంచులు పాలకొండ సురేష్, ఉస్మాన్ అలీ, మాజీ ఎంపిటి సి కద్దురి రాజు, ఉపసర్పంచ్ ఎల్లగౌడ్, తీగల లక్ష్మణ్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల కుమార్, కాటబోయిన అశోక్, అవునూరి నాగరాజు, దుప్పెలి రాజు, లింగారెడ్డి రాజశేఖర్, చందు, అజయ్ యూత్,సోషల్ మీడియా నాయకులు పెద్ద టోర్నమెంట్ ఆర్గానైజర్స్ దొంతురి రంజిత్,ఉప్పునూతుల రవీందర్, శివ తదితరులు పాల్గోన్నారు

# బతుకమ్మ పండుగ ఏర్పాట్లలో కాంగ్రెస్ వైఫల్యం





**బీఆర్ఎస్ నేతల విమర్శలు**

**హనుమకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బాలసముద్రంలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ ఆధ్వర్యంలోని బతుకమ్మ వేడుకల్లో పార్టీ ముఖ్య నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ "తెలంగాణ పండుగల ప్రాధాన్యతే తెలియని దుస్థితి కాంగ్రెస్‌ది. బతుకమ్మ వంటి ఆత్మగౌరవ పండుగ నిర్వహణలో కాంగ్రెస్ విఫలమైంది. రాష్ట్రంలో ఎక్కడా సరైన ఏర్పాట్లు లేవు. ప్రజల విశ్వాసాల పట్ల గౌరవం లేని పాలన కొనసాగుతోంది. బీఆర్ఎస్ శ్రేణులే స్వచ్ఛందంగా ఏర్పాట్లు చేస్తున్నారు" అని విమర్శించారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ 'కేసీఆర్ హయాంలో ప్రతి వర్గం సుఖసంతోషాలతో పండుగలు జరుపుకుంది. బీసీ, ఎస్టీ, ఎస్సీ వర్గాల కోసం ప్రత్యేక భవనాలు, నిధులు కేటాయించిన ఘనత కేసీఆర్‌దే. కానీ కాంగ్రెస్ రెండు ఏళ్లలోనే రాష్ట్రాన్ని వెనక్కు నెట్టింది" అని అన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ "ఉద్యమ ఆత్మతో సాగిన బతుకమ్మ పండుగలో కూడా కాంగ్రెస్ వైఫల్యం కనబరిచింది. కేసీఆర్ హయాంలో చీరలు అందించగా, ఇప్పుడు కంటి తుడుపు కానుకలతో మోసం చేస్తున్నారు. రైతులకు యూరియా దొరకని పరిస్థితి ఏర్పడింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ప్రభుత్వ విప్ గొంగడి సునీత మాట్లాడుతూ "బతుకునిచ్చే బతుకమ్మ పండుగ పట్ల కూడా నిర్లక్ష్యం కనబరుస్తున్న కాంగ్రెస్, ఇచ్చిన హామీలన్నీ మరిచిపోయింది. ఉద్యోగాలు, స్కూటీలు, బంగారం అన్నీ మాటలకే పరిమితమయ్యాయి. ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతోంది" అని విమర్శించారు. మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ మాట్లాడుతూ ప్రశ్నించే శక్తులపై కేసులు పెట్టి కాంగ్రెస్ అణచివేస్తోంది. తెలంగాణలో కూల్చివేతలు, కోతలు తప్ప అభివృద్ధి కనిపించడం లేదు. ప్రజలే కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారు అని అన్నారు.

**వేడుకల సందడి..**

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గౌరమ్మలతో బతుకమ్మలను పేర్చి భక్తి శ్రద్ధలతో ఆడి పాడారు. తెలంగాణ ఉద్యమ గీతాలు, బీఆర్ఎస్ పాటలకు అడబిడ్డలు నృత్యం చేశారు. మహిళలకు భోజన విందు ఏర్పాటు చేసి, బతుకమ్మ కానుకగా చీరలు పంపిణీ చేశారు.

# చీకటిలో అయుష్ ఆరోగ్య మందిరం.. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో !

**అంబాలలో నాలుగేళ్లుగా అంధకారంలో ఉంటున్న ఆయుష్ ఆరోగ్యమందిరం**

**జిల్లా వైద్యారోగ్య శాఖధికారుల నిర్లక్ష్యం**

**వినతి పత్రాలు అందజేసిన చలించని అధికారులు**

**విద్యుత్ కనెక్షన్ ఇవ్వని విద్యుత్ శాఖ అధికారులు**

**తక్షణమే స్పందించి ఆయుష్ ఆరోగ్య మందిరానికి కరంట్ ఇవ్వాలని ప్రజల డిమాండ్**


**ప్రజల కష్టాలు పట్టని స్థానిక నాయకులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**




హనుమకొండ జిల్లాలోని కమలాపూర్ మండలం అంబాల గ్రామంలోని అయుష్ ఆరోగ్య మందిరం నాలుగేళ్ల నుండి విద్యుత్ లేకుండా చీకటిలో మగ్గిపోతుంది. చిన్నారులకు వారానికి రెండుసార్లు వేయాల్సిన వ్యాక్సిన్ ఫ్రిజ్ పెట్టాల్సిన కరంట్ లేకపోవడంతో పలుఇబ్బందులు. ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదం ఏర్పడితే ఏంటని... స్థానికులు అధికారులు నిర్లక్ష్యాన్ని నిలదీసే వైనం కనిపిస్తుందని ప్రజలు అనుకుంటున్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం అంబాల గ్రామం పరిధిలోని అయుష్ ఆరోగ్య మందిరం గత నాలుగు సంవత్సరాలుగా విద్యుత్ కనెక్షన్ లేకుండా పని చేస్తోంది. ప్రస్తుత సమయంలో రోగుల అత్యవసర చికిత్సల కోసం టార్చ్ లైట్ వాడుతారు. వ్యాక్సిన్ ల కోసం వచ్చే చిన్నారులకు అక్కడి ఆశాలు విసన కర్రలతో గాలి విసరడం పై అధికారుల నిర్లక్ష్యం బహిర్గతమవుతుంది. ప్రభుత్వం ఆరోగ్య హక్కుల గురించి ప్రచారం చేస్తుంది. కానీ అంబాల గ్రామంలోని ఆరోగ్య కేంద్రానికి సాధారణ విద్యుత్ సరఫరా కూడా లేకపోవడం, అయితే ఇది నాలుగు ఏడాది పాటు కొనసాగిన సమస్య అని స్థానికులు అంటున్నారు. వైద్యారోగ్య శాఖ అధికారుల పరంగా ఫైళ్లు తిరిగి మాత్రమే ఉంటాయి, ప్రధాన ఆధార కార్యాచరణ లేదు అని స్థానిక ఆరోగ్య ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. తక్షణగా పునఃసంయోజన (ఎలక్ట్రిక్ కనెక్షన్) ఏర్పాటు చేసి, అయుష్ మందిరానికి స్థిర విద్యుత్ సరఫరా కల్పించాలి. ఈ సమస్య అధికారుల దృష్టిలోకి రాకపోతే బాధ్యత వహించాల్సిన అధికారులపై సమగ్ర విచారణ జరపాలి. పునఃశ్రేణి ప్లాన్ (బ్యాక్ అప్ పవర్) ు జనరేటర్, సోలార్ బ్యాక్అప్ ఏర్పాటు చేయడం కోరారు. ప్రజల జీవితం ప్రమాదంలో పడిన విషయం వల్ల జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారి తక్షణ చర్య తీసుకోవాలి.

## కీలక అడుగు వేసిన నటి వరలక్ష్మి శరత్ కుమార్



విలక్షణ నటనతో తెలుగు, తమిళ ప్రేక్షకులకు సుపరిచితురాలైన నటి వరలక్ష్మి శరత్ కుమార్ తన కెరీర్‌లో మరో కీలక అడుగు వేశారు. కేవలం నటనకే పరిమితం కాకుండా, దర్శకనిర్మాతగా కొత్త అవతారం ఎత్తారు. తన సోదరి పూజా శరత్ కుమార్‌తో కలిసి 'దోస డైరీస్' పేరుతో సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించారు. ఈ బ్యానర్‌పై తొలి చిత్రంగా 'సరస్వతి' అనే సినిమాను తెరకెక్కిస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి వరలక్ష్మి దర్శకత్వం వహించడమే కాకుండా, ప్రధాన పాత్రలోనూ నటిస్తుండటం విశేషం. ఇది ఒక హై-ఆక్టేన్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకోనుంది. విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో 'సరస్వతి' పేరులోని 'తి' అక్షరాన్ని ఎరుపు రంగులో హైలైట్ చేయడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో భారీ తారాగణం పాలుపంచుకుంటోంది. సీనియర్ నటుడు ప్రకాశ్ రాజ్, నటి ప్రియమణి, యంగ్ హీరో నవీన్ చంద్ర కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్టార్ సంగీత దర్శకుడు తమన్ ఈ చిత్రానికి స్వరాలు సమకూరుస్తున్నారు. తన కొత్త ప్రయాణం గురించి వరలక్ష్మి స్పందిస్తూ.. "దోస డైరీస్ మొదటి పేజీ సరస్వతి మీ ముందుకు రాబోతుంది. మా ప్రయాణం ఈరోజు ప్రారంభమైంది. రాబోయే పేజీలు మరింత ప్రకాశవంతంగా ఉంటాయి" అని తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ ప్రకటన వెలువడిన వెంటనే, పలువురు నెటిజన్లు, సినీ ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ దర్శకురాలిగా, నిర్మాతగా విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.